## 302 శుభవర్తమాన ప్రకటన

రా – బ్యాగు (చాయ: యేసుని ప్రేమను నేమారక) తా–ఆది

యేసుని సుచరిత – మెంత పొసగినది – యెవ్వరు విని యెద – రీ జగతిన్ భాసుర నయ మను – బంధము గలిగిన – భక్తుల కిది సౌ – భాగ్యముగా ॥యేసు॥

1. దాసుల మొఱలను – దప్పక వినుచును – ధైర్యము నొసఁగెడి – దాత సుమీ = దోసముల గమిఁ – ద్రోయ బలముగల – దొడ్డ దొరకు నుతి – దూతలచేన్ ॥యేసు॥
2. పాప నరులఁ గని – పావనం బొనర్చను – భార మనని ఘన – బంధువుఁ డు – ఆ పరమ జనకు – నాజ్ఞఁ బడసి నెరి యాధ్యుఁడిడుమ – లొందె నుయిలన్ ॥యేసు॥
3. సిలువపై నిలచి – చేటు వడుచు మరి – చివరకు జనకుని – చిత్తమునన్ = చెలువగ మనవిని – జేసెను నరులకు శిక్ష తొలఁగుటకు – శ్రీకరుఁడౌ ॥యేసు॥
4. పాప రహిత య – పార మహిమమున– పాత్రమ మరి కుడి – పార్శ్వమునన్ = పాపులవిషయము – ప్రార్థన మొనర్చెడి – భావము గల హిత – భాస్కరుఁడౌ నా ॥యేసు॥
5. దుషులు ననుఁ గని – దూషణ నుడువులు – దగ్ధము లనక – దూరిన నా = ఇష్టుఁడు వడసిన యిడుమలు దలఁచి = యించుక పగ మది – నెంచను నా॥యేసు॥

## 303 కాలము గతించిపోవుచున్నది

రా – జంఝూటి తా–త్రిపుట

పోయెఁగ పోయెఁగ – కాలము వెళ్లి – పోయెఁగ పోయెఁగ = మాయ సంసార సం – పదఁ గూర్ప మరిగి – యాయు వంతయు వ్యర్థ – మైపోయెఁ దరిగి ॥పోయెఁగ॥

1. ఇలలో నెందరు నీతో – నీడైనవారు = కలఁ గాంచి మేల్కొన్న – గతి మడసినారు ॥పోయెఁగ॥



2. జల బుద్బుదము కంటె – చులకని బ్రదుకు = దలపోసి దీని యా – శలు గొయ్యి వెదకు ॥పోయెఁగ॥
3. ఎన్నాళ్ళు సుఖ పెట్టె – నెరవౌ నీ మేను = కన్ను మూసిననాఁడె – కాటి పాలౌను ॥పోయెఁగ॥
4. మద మత్సరముల వెం–బడి గూడి నీవు = హృదయాభిమానము – వదలు కొన్నావు ॥పోయెఁగ॥
5. చెడు దుర్గుణముల పో – షించుట విడువ = గడబాట్లు నీ కనులు – గానంగలేవ ॥పోయెఁగ॥
6. జవ్వన బలముచే – క్రొవ్వుచు నీవు = నవ్వులాటల ప్రొద్దు – నడిపి యున్నావు ॥పోయెఁగ॥

–పురుషోత్తము చౌదరి

## 304 రక్షణ మార్గము

రా – సౌరాష్ట్ర తా–ఆట

వినరే యేసుక్రీస్తు బోధ – మదిని – గొనరే – యాతని సత్య బోధ – వినిన యేసుని బోధ – విశ్వాసమున మీరు – గొనయెదరు నిజముగ – గొప్ప భాగ్యంబులు ॥వినరే॥

1. దారి దొలఁగియున్న – వారినెల్లను బ్రోవఁ – గోరివచ్చితి నంచు – కూర్మి యేసువు తెల్పె ॥వినరే॥
2. మన పాపముల నెల్ల –మన కొరకు వహియించి – మన యందు దయచేతఁ దన ప్రాణమర్పించి ॥వినరే॥
3. మారు మనసు నొంది – మరల రమ్మంచువే – మారు బిలుచు యేసు – మైత్రిని దలఁచుచు ॥వినరే॥
4. తన యాజ్ఞ గైకొని – తన సేవజేసెడి – మనుజుల కొసఁగును –మనసున నెమ్మిది ॥వినరే॥
5. తాను నడచిన త్రోవ – తన జనులు ద్రొక్కను – తానెపుడు చేయును – తగిన సహాయ్యంబు ॥వినరే॥

– పులిపాక జగన్నాథము